# బోనస్ రాకపాయె..


నారక్కపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నర్సంపేట ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ (ఫైల్)

- మూడు నెలలుగా రైతుల ఎదురుచూపులు
- నేటికీ జమకాని డబ్బులు
- ఖాతాలో జమచేయాలని వేడుకోలు

నల్లబెల్లి: సన్న రకం ధాన్యం పండించిన రైతులకు బోనస్ కోసం ఎదురుచూపులు తప్పడంలేదు. సన్న రకం ధాన్యం క్వింటాకు రూ.2,320 గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో బోనస్ వస్తుందనే ఆశతో రైతులు సన్న రకం వరి పంట సాగు చేశారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులకు కాకుండా రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. రైతులు ప్రభుత్వానికి ధాన్యం విక్రయించి మూడు నెలలు పూర్తయినా నేటికీ బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో అయోమయంలో పడ్డారు. ప్రస్తుతం ఖరీఫ్ పంట పెట్టుబడి కోసం ఈ డబ్బులు అవసరమని, త్వరగా ఇవ్వాలని రైతులు వేడుకుంటున్నారు.

**45,218 క్వింటాళ్ల ధాన్యం సేకరణ**

నల్లబెల్లి మండలంలో రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో అధికారులు 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా 911 మంది రైతుల నుంచి 45,218 క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కానీ, రైతులకు రావాల్సిన రూ.22.60 లక్షల బోనస్ డబ్బులను ప్రభుత్వం నేటికీ చెల్లించలేదు.

**రూ.53 వేల బోనస్ రావాలి..**



సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో నమ్మి 10 ఎకరాల్లో సన్న రకం వడ్లు పండించాను. గోవిందాపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 106.80 క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించాను. బోనస్ డబ్బులు రూ.53,400 రావాలి. బోనస్ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతుంటే దాటవేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు చెల్లిస్తే వర్షాకాలం వరి సాగుకు పెట్టుబడి కోసం ఉపయోగపడుతాయి. అలస్యం చేయకుండా డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమచేయాలి.

– గుగులోత్ మునేందర్, రైతు, ఎర్రచెరువు తండా

# పశుపోషణలో జాగ్రత్తలు తప్పనిసరి

- నెక్కొండ ఏఎంసీ చైర్మన్ హరీశ్‌రెడ్డి


పశువైద్య శిబిరంలో మాట్లాడుతున్న హరీశ్‌రెడ్డి

నెక్కొండ: పశుపోషకులు జాగ్రత్తలు పాటించడంతో మూగజీవాలు ఆరోగ్యంగా ఉంటాయని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొట్లకొండ గ్రామంలో బుధవారం నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించగా.. హరీశ్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. వర్షాకాలంలో చిరుజల్లులు, చిత్తడి నేలలు పాడి పశువుల్లో పలు రోగాలకు కారణమవుతాయన్నారు. కలుషిత నీరు, ముసురు వర్షం, ఈగలు, దోమలు, పచ్చిక అనారోగ్యానికి దారి తీస్తాయని ఆయన పేర్కొన్నారు. ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా రైతులు పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎప్పటికప్పుడు వైద్యశిబిరాన్ని నిర్వహించి పశుగణాభివృద్ధికి అధికారులు కృషి చేయాన్నారు. కార్యక్రమంలో నెక్కొండ, అలంకానిపేట పశువైద్యాధికారులు మమత, రామ్మోహన్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేశ్‌రెడ్డి, డైరెక్టర్లు కొత్తపల్లి రత్నం, మహ్మద్ ఖలీల్, రావుల మహిపాల్‌రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, మల్లారెడ్డి, నైజాంనాయక్, నాయకులు బక్కి అశోక్, ఈదునూరి సాయికృష్ణ, బానోతు శంకర్, రావుల రాజు, కునుసోతు శంకర్, ఈదునూరి ప్రభాకర్, వడ్డె యాకాంబ్రం, పశు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట ఆరోగ్య కార్డులు తీసుకోవాలి

ఖానాపురం: మండల పరిధిలోని రైతులు పంట ఆరోగ్య పత్రం కార్డులను తీసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలో రెవెన్యూ, అటవీ, వక్ఫ్, కొత్త పోడు భూములు ఉండి సాగు చేసుకుంటున్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద కార్డులు తీసుకోవాలన్నారు. సొంత భూమి లేదా కౌలు భూమి అయితే సాగుభూమి పత్రాలు చూపించి తీసుకోవాలని సూచించారు.

## క్లుప్తంగా

### సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు



నర్సంపేట రూరల్ : రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగబడులు పొందాలని శాస్త్రవేత్త విశ్వతేజ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు 45 రోజుల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో పర్యటించారు. ఇందులో భాగంగా బుధవారం రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు, భూసారం, పంటలు, ఆహారపు అలవాట్లు, తదితరాలను పరిశీలించారు. అనంతరం రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో సతీష్, కిషోర్, ఏఈఓలు అశోక్, వినేకర్, సంధ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాహుల్, గణేష్, మహేష్, అభిరామ్, మక్బుల్, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



రాయపర్తి: కార్యకర్తలను కంటికి రెప్పలాకాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు నాగపురి రాంబాబు, దీకొండ దేవేందర్, దీకొండ సుధాకర్, దామరశెట్టి ఆగయ్య, బుర్ర రవి, కత్తి వెంకన్న, బండారి రాజు, రామగిరి భాస్కర్, అడ్లూరి రాంబాబు, చిదిరి రాజు, బండపల్లి సిద్దులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దయాకర్‌రావు వారికి బీఆర్ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సింహానాయక్, అనిమిరెడ్డి, కుమార్‌గౌడ్, మధు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలకేంద్రంలో బుచ్చమ్మ మృతిచెందగా నివాళులర్పించారు.

### బీఆర్ఎస్, బీజేపీలతోనే ప్రాజెక్టుల విధ్వంసం



వర్ధన్నపేట : బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు క్విడ్ ప్రో విధానాలు అవలంబించడం ద్వారా రాష్ట్రంలో ప్రాజెక్టులు విధ్వంసానికి గురయ్యాయని ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మండలంలోని చెరువులు నింపేందుకే దేవాదుల ప్రాజెక్టు మంజూరైందని, ఈ విషయం 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు గుర్తుకురాలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలన తీరును బీజేపీ ఏనాడూ ప్రశ్నించలేదని, వారికి వత్తాసు పలుకుతూ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, పోశాల వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

### నర్సంపేట ఏపీఎంగా ఝాన్సీ



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలం ఐకేపీ ఏపీఎంగా నెల్లుట్ల ఝాన్సీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించి మహేందర్ పరకాలకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో హనుమకొండ జిల్లా దామెర మండలంలో విధులు నిర్వహించిన ఝాన్సీ వచ్చారు. ఈసందర్భంగా సీసీలు, సిబ్బంది ఏపీఎంను సన్మానించారు.

**దుగ్గొండిలో..**


రమేష్

దుగ్గొండి: మండల కేంద్రంలోని ప్రశాంతి మండల సమాఖ్య ఏపీఎంగా రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జనగామ జిల్లాలో ఏపీఎంగా పనిచేసిన రమేష్ బదిలీపై దుగ్గొండికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడానికి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతానన్నారు. బకాయి లేని సంఘాలు లేని మండలంగా నిలబెట్టడానికి ప్రతి మహిళా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# సల్లంగసూడు పోచమ్మ తల్లి


నల్లబెల్లి: ఊరేగింపుగా నృత్యం చేస్తున్న భక్తులు


పర్వతగిరి: దౌలత్‌నగర్ ఆలయం వద్ద..

శ్రావణ మాసం నేపథ్యంలో గ్రామాల్లో బుధవారం పోచమ్మతల్లి బోనాల వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు బోనాలతో బయల్దేరగా.. డప్పు చప్పుళ్లతో సందడి నెలకొంది. కోళ్లు, యాటలను అమ్మవారికి బలిచ్చిన భక్తులు, బోనాలను సమర్పించి పిల్లాపాపలను సల్లంగ చూడమని వేడుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


రాయపర్తి: సన్నూరులో బోనాలతో మహిళలు


సంగెం: గవిచర్లలో..

# ప్రజలు వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

- వైద్యాధికారి రహెలా తస్నీర్


రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నెక్కొండ: మండలంలోని వివిధ సబ్ సెంటర్ల పరిధిలో కొనసాగుతున్న సమగ్ర ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని నెక్కొండ పీహెచ్‌సీ వైద్యాధికారి రహెలా తస్నీర్ అన్నారు. బుధవారం మండలంలోని రెడ్లవాడ, గొట్లకొండ, బడి తండాలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాల్లో ఆమె పాల్గొని, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలే సమయంలో డెంగీ, మలేరియా బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రజలు చెత్తచెదారాన్ని డ్రెయినేజీల్లో, వీధుల్లో వేస్తే దోమలు, ఈగలు అధికంగా వ్యాపిస్తాయని ఆమె పేర్కొన్నారు. చెత్తను గ్రామ పంచాయతీ సేకరణ వాహనాల్లోనే వేసి గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

నల్లబెల్లి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం వామపక్షాలు, సామాజిక సంఘాలు, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 8న వరంగల్ శివనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ, సామాజిక, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించిన మోదీ ప్రభుత్వం బిల్లు ఆమోదించకుండా తాత్సారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయడం, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం సరికాదన్నారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన బీజేపీ ఎమ్మెల్యేలు ఇప్పుడు మౌనంగా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇతర పార్టీలను భాగస్వాములను చేయకుండా కాంగ్రెస్ లబ్ధిపొందాలని ప్రయత్నిస్తుందని అన్నారు. సమావేశంలో నాయకులు చీకటి ప్రకాశ్, మేడిపల్లి రాజ్ గౌడ్, రాపర్తి సంపత్, కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు నిర్మిద్దాం


నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వర్ధన్నపేట: రాష్ట్రంలో గద్దర్ ఉద్యమస్ఫూర్తిని ప్రచారం చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగింపుగా గ్రామ గ్రామాన ప్రజాఉద్యమాలు నిర్మిద్దామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, రమేష్, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

నర్సంపేట: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ బూర ఆగయ్యగౌడ్ పెద్ద కుమారుడు బూర అశోక్ బుధవారం భూపతిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, భైరి మురళి, కొల్లూరి మధుకర్, తుమ్మలపల్లి సందీప్, ఛీరం భరత్‌రెడ్డి, సామల ప్రశాంత్, వీరన్న, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బియ్యం అందజేత**

నర్సంపేట పట్టణానికి చెందిన ముదిరాజ్ కుల సంఘం సలారి బూస రాజు తల్లి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం కుల సంఘం నుంచి 50 కేజీలు, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు మోటం రవి 50కేజీల బియ్యం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కుల పెద్ద మనిషి నాయిని వేణుచంద్, అధ్యక్షుడు మోటం రవికుమార్, గౌరవ అధ్యక్షుడు బొల్ల స్వామి, గిన్నె ఐలయ్య, సంఘం బాధ్యులు నాయిని సతీష్, బోళ్ల రంజిత్, మోటం కన్ని, సంగినేని రవి, చొప్పరి సది పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్


నర్సంపేట: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్


పర్వతగిరి: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, తదితరులు


ఖానాపురం: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సునీల్

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పలువురు తెలంగాణ ఉద్యమకారులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొనియాడారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


వర్ధన్నపేట: ల్యాబర్తిలో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


దుగ్గొండి: గిర్నిబావిలో..


నెక్కొండ: నివాళులర్పిస్తున్న నాయకులు


సంగెం : తహసీల్దార్ కార్యాలయంలో..

### పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు తాగించాలి


వాక్సినేషన్ చేస్తున్న ఏఎన్ఎం కోమల

నర్సంపేట రూరల్ : పుట్టినబిడ్డకు గంటలోపే ముర్రుపాలు తాగించాలని భాంజీపేట ఏఎన్ఎం కోమల అన్నారు. నర్సంపేట మండలంలోని భాంజీపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. చిన్నారులకు వాక్సినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ మరియ, విజయ, ఆశ వర్కర్ రాణి, సౌజన్య, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక**

దుగ్గొండి: మండలంలోని బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు గోపరబోయిన శ్రీనివాస్, తాతా రాజేందర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయాలు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నాయకులు బండారి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవివర్మ, మేర్గు కట్టమల్లు, తదితరులు పాల్గొన్నారు.

**కార్యవర్గం ఎన్నిక**


రమేష్, అధ్యక్షుడు

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బలభద్ర రమేష్, ఉపాధ్యక్షుడిగా కోట చిన్న రాజు, ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాస్, కోశాధికారిగా కందకట్ల రఘుపతి, సహాయ కార్యదర్శిగా ములుక అయిలయ్య, కమిటి సభ్యులుగా చెట్టి నర్సింహారాములు, కొండబత్తుల రవీందర్, కోట రాము, వడ్డెపల్లి మల్లయ్య, ముల్క రమేష్, బలభద్ర రాజు ఎన్నిక కాగా సలహా కమిటి సభ్యులుగా వడ్డెపల్లి చంద్రమౌళి, కొండ్లె చంద్రప్రకాష్, ముల్క నర్సింహారాములు, మామిడాల వెంకటేశ్వర్లు ఎన్నకయ్యారు.

### సంక్షిప్త సమాచారం..

**ఢిల్లీ ధర్నాలో మండల నాయకులు**

సంగెం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ధర్నాలో సంగెం మండలం నుంచి పలువురు బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం చేస్తామని బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి అంజన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో సంగెం మండల బీసీ నాయకులు ఆగపాటి రాజు, గోపతి రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**సుష్మాస్వరాజ్ వర్ధంతి వేడుకలు**


నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట: కేంద్ర మాజీ మంత్రి సుష్మస్వరాజ్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేడ్కర్ తదితరులు సుష్మాస్వరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంభం కోమల్‌రెడ్డి, సుంకరి రవికుమార్, రవీంద్రచారి, శ్రీనివాస్, సరిత, మదన్, మార్త సంధ్యరాణి, ఠాకూర్ విజయ్‌సింగ్, మాస్ శివ, నిశాత్, సతీష్, విక్రం, కార్తీక్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

**సేవలు చేయడంలోనే సంతోషం**



రాయపర్తి: పుట్టిన మండలానికి సేవలు చేయడంలోనే సంతోషంగా ఉందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని శివరామపురం శివారు సుభాష్‌తండాలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో తీజ్ ఉత్సవాల్లో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బీల్‌నాయక్‌తండావాసుల కోరిక మేరకు డీజే బాక్స్, మైక్‌సెట్‌లను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, రంగు కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**వనప్రేమి అవార్డు గ్రహీత గోకా జన్మదిన వేడుకలు**



నర్సంపేట: నర్సంపేట పట్టణానికి చెందిన పర్యావరణ వేత్త, వన ప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలోని శాంతివనంలో బంధుమిత్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ పాల్గొని మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గోకా వినోద్ దంపతులు, గిరగాని సుదర్శన్‌గౌడ్, ప్రభాకర్, వెంకటస్వామి, రాము, భరత్‌రెడ్డి, దూదిమెట్ల కుమార్, మాదాసి రవి, రాజు, బాలు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్ది జన్మదిన వేడుకలు


పండ్లు పంపిణీ చేస్తున్న స్వప్న, నాయకులు

నర్సంపేట/ ఖానాపురం/ నల్లబెల్లి: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను బుధవారం నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, రాయిడి రవీందర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నామాల సత్యనారాయణలు, ఖానాపురం మండలంలో మాజీ ఎంపీపీ ప్రకాశ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.